

అయిదవ

# కవితా సంకలనం

# నెలనెలావెన్నెల

ప్రచురణ

చైతన్యపురి, హైదరాబాదు

నెలనెలా వెన్నెల - కవన సంకలనం 2010

**సంపాదకులు :**

మునిపల్లె రాజు

కె.వి. రామానాయుడు

సి.వి.కృష్ణారావు

పార్వతిమోహన్

జాన్ హైడ్ కనుమూరి

**అట్ట అలంకరణ :**

అగస్టస్ కనుమూరి

**చిత్రాలు :**

నాగార్జున

డా|| హిమబిందు

వెల : 75/-

నెలనెలా వెన్నెల

బాబూ టవర్స్, చైతన్యపురి, హైదరాబాదు

ఫోను : 040-24044262

# నెలనెలా వెన్నెల - కవన సంకలనం

ఇందులో..


| | | |
|---|---|---|
| | ...నిన్న | సి.వి. కృష్ణారావు, పార్వతీమోహన్ |
| 1. | మనిషి | అందెశ్రీ |
| 2. | పిట్టగూడు | అందెశ్రీ |
| 3. | వికృతియైన ప్రకృతి | వై. కృష్ణకుమారి |
| 4. | రక్తసిక్త మందిర కంఠాలు ఒర్చిన ప్రార్థన | బి.యస్.యం. కుమార్ |
| 5 | సాకీ వృత్తాల్లో పరిపూర్ణ మృత్యుశిల ఆమె భవధార | బి.యస్.యం. కుమార్ |
| 6. | అమ్మ వచ్చింది నీ మాటలేదు | సి. వి. కృష్ణారావు |
| 7. | సంధ్య | సి. వి. కృష్ణారావు |
| 8 | అదిలాబాద్, క్రిస్యస్, 2000 | వాడ్రేవు చినవీరభద్రుడు |
| 9. | హైదరాబాద్, క్రిస్యస్, 2000 | వాడ్రేవు చినవీరభద్రుడు |
| 10. | మరణశాసనం | దావులూరి జయలక్ష్మి |
| 11. | గవాక్షం | దావులూరి జయలక్ష్మి |
| 10.. | అతడు .. నేను.. కొన్ని సాయంకాలాలు | జాన్ హైడ్ కనుమూరి |
| 11. | మరోవనాన్ని స్వప్నిస్తాను | జాన్ హైడ్ కనుమూరి |
| 12. | సోదమ్మో దంతం | ఎన్.సి. ధర్మాచార్యులు |
| 13. | ఎంకట సామి | ఎన్.సి. ధర్మాచార్యులు |
| 14. | స్వప్నశాల | ఎం.ఎస్. నాయుడు |
| 15. | పచ్చి గవ్వ | ఎం.ఎస్. నాయుడు |
| 16. | నైరూప్య చిత్రం | నిశాపతి |
| 17. | కన్నీటి డ్రిప్ | నిశాపతి |
| 18 | కల నిజమౌనా...? | యం. పార్వతీ మోహన్ |
| 19. | గ్రిన్ వితౌట్ ది ఛెషైర్ కాట్ | నందివాడ భీమారావు |
| 20. | పాడే వేమన | నందివాడ భీమారావు |
| 21. | లిప్తలు | నందివాడ భీమారావు |
| 22. | జ్వరసంధి | మునిపల్లె రాజు |
| 23. | వివేకానంద సాక్షాత్కారం | మునిపల్లె రాజు |
| 24. | అయితేనేం? | ముకుంద రామారావు |
| 25. | అనువాద శరీరం | ముకుంద రామారావు |
| 26. | మోహనయ్య పదాలు | టి. మోహన్ రెడ్డి |
| 27. | మార్పు ఆలోచన గాంధీమార్గం | టి. మోహన్ రెడ్డి |
| 28. | కొండవాలు | యాకూబ్ |
| 29. | సం'దేహం' | యాకూబ్ |
| 30. | మండుటెండ | పి. లక్ష్మీనారాయణ |

31. ఇప్పుడు కావల్సింది శేషభట్టర్ రఘు
32. తనొక మంత్రదండం-నేనొక పిల్లనగ్రోవి శేషభట్టర్ రఘు
33. నేను కె.వి. రామానాయుడు
34. నేనిక్కడకు వచ్చింది కె.వి. రామానాయుడు
35. న్యాయమే అన్యాయం సి.ఎస్. రామచంద్రమూర్తి
36. ఎందుకిలా సి.ఎస్. రామచంద్రమూర్తి
37. తెగిపడిన తెరచాపలు రూప్‌కుమార్ డబ్బీకార్
38.. సర్రియలిస్టిక్ ముఖచిత్రం రూప్‌కుమార్ డబ్బీకార్
39. ఒక సందర్భం రేణుక అయోల
40. ఎవరో నేర్పే పాఠం రేణుక అయోల
41. అసంపూర్ణ గీతం వి.ఆర్. విద్యార్థి
42. తప్పిపోయిన ఆకాశం వి.ఆర్. విద్యార్థి
43. కుండలు పదిలం ఎం. వీరయ్య
44. బాతాఖాని దుకాణం ఎం. వీరయ్య
45. ఓ ముష్టి ఆలాపన శీలా వీర్రాజు
46. ఒట్టేసి చెప్తున్నా శీలా వీర్రాజు
47. సంకల్పం అమ్మంగి వేణుగోపాల్
48. తాకట్టు అమ్మంగి వేణుగోపాల్
49. పితృవాక్యం నాళేశ్వరం శంకరం
50.. సెజ్ స్వరాజ్యం నాళేశ్వరం శంకరం
51. సరిజోడు శిలాలోలిత
52.. మట్టిదుప్పటి శిలాలోలిత
53. విశ్వామోదం వేణు సంకోజు
54. కానుక ఒబ్బిని సన్యాసిరావు
55.. కన్నీటి పూలు ఒబ్బిని సన్యాసిరావు
56. నిరాయుధలం కాదు శీలా సుభద్రాదేవి
57. బాల్యంతో దోస్తీ శీలా సుభద్రాదేవి
58. నీడలాంటి కవిత సుమనశ్రీ
59. మోక్షప్రాప్తికి కొన్ని జన్మలముందు సుమనశ్రీ
60. ఇక్కడ భవిష్యత్తుకు మెరుగు పెడతారు స్వాతి శ్రీపాద
61. ఏదీ... అక్కడ? స్వాతి శ్రీపాద
62. బాల్యం సునీతా రాంమ్మోహనరెడ్డి
63. కొన్ని విచిత్రాలు హెచ్చార్కె
64. డేట్ లైన్ ః హైద్రాబాద్, 2010 హెచ్చార్కె

**... నిన్న**

## కవిత్వం మాటల్తో నిర్మించిన మరో కొత్త ప్రపంచం

కవులు రచయితలు తమ రచనల్ని పూర్తికాగానే చదువుకొని తమకుతామే సమీక్షించుకుంటారు. తృప్తి  అసంతృప్తుల మధ్య కొట్టుమిట్టాడుతారు. తమలో తాము చర్చించుకోవటమే కాకుండా తోటివారికి ప్రతిభ చూపించాలని ఉబలాట పడుతారు, మెచ్చుకోలు కోరుకుంటూ.

ఇలాంటి సందర్భంలో ఆ కొద్ది సమయం కాంతివంతమౌతుంది.

అప్పుడే అన్ని సిద్ధాంతాలు, తమ తమ అమూల్యాభిప్రాయాలు ఇచ్చి పుచ్చుకోవటం జరుగుతుంది. ఒకే వృక్షం అనేక పుష్పాలకు ఆలంబనమైనట్లు, ఒకే సమావేశం అసంఖ్యాక మేధో వుద్విగ్నలతకు ఆలంబనమౌతుంది.

1982లో 'నెలనెలా  వెన్నెల' సమావేశాలు ఇలాగే ప్రారంభమైనయి.

తీరికెక్కడిది? బ్రతుకు పోరాటంలో నెలకొక్కసారయినా అనేకమంది కలుసుకొని కావ్యగోష్టి జరుపుకుందామనే సమిష్టి నిర్ణయం  'నెలనెలా వెన్నెల' రూపంలో 28 సంత్సరాలు గడిచినయి.

ప్రతి సమావేశంలో కవుల స్వీయ పఠనం జరిగేది. కవులేకాక కథకులు, చిత్రకారులు, గాయకులు పాల్గొనేవారు. రచయితల్లో అందరూ ఒకే సిద్ధాంతానికి కట్టుబడి ఉండేవారు కాదు. వేయి పుష్పాలు వికసించనీ, వేయి మేధస్సులు రాణించనీ అనేదే ఈ వేదిక లక్ష్యం మొదటినుంచి. నిండు సౌభ్రాత్రుత్వంతో జిగ్ఞాసతో సమావేశాల్లో పాల్గొనేవారు.

మొదటి నాలుగు సంవత్సరాలు నెలకోసారి ఒక్కొక్క సభ్యుని యింట్లో జరిగినయి. తర్వాత శ్యాంనగరు శ్రీ అంజయ్య ఆడిటోరియంలో (ఆడిటోరియం యాజమాన్యంకు మా కృతజ్ఞతలు), తరువాత ఆస్మాన్‌గడ్ డా॥ మోహనరావు 'నయావరణ్' భవనంలో, ఇప్పుడు చైతన్యపురిలో జరుగుతున్నయి.

1993లో ఒక కొత్త ఒరవడికి నాందిపలికింది. లబ్ధప్రతిష్టుడైన అతిథి సమక్షంలో ఒక అంశాన్ని గంట చర్చించటం ద్వారా ఆవిషయం మీద అవగాహన విస్తృతమయ్యేది.

ఈ 28 సంవత్సరాల్లో పుస్తకావిష్కరణలు, ద్రష్టల ఉపన్యాసాలు, వర్ధమాన రచయితలలకు పురస్కారాలు, ఇతర విశిష్ట కార్యక్రమాలు జరిగినవి. హైదరాబాదులోనే కాక ఇతర పట్టణాల్లో  'నెలనెలా  వెన్నెల' ఉనికి తెలుసు.

జూలై 31, 1989 నాడు 'కవితాశిబిరం' అన్న మకుటంతో ఉదయం 10 గంటలనుంచి సాయంత్రం దాకా పద, పద్య, గేయ రచనలమీద గోష్ఠి జరిగింది. అందులో శ్రీయుతులు వేటూరు ఆనందమూర్తి, జూలూరి హనుమంతరావు, ముదిగొండ వీరభద్రయ్య గార్లు పాల్గొన్నారు.

రెడ్ హిల్స్‌లో వున్న ఫెడరేషన్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు హాలులో 24-6-1990 తేదిన 'కవిసమయం' అన్న విశిష్ట కార్యక్రమం జరిగింది. ఇరవై ఒక్కమంది కవులు తమ కవితలను తమ పేరు లేకుండా రచన మాత్రమే కాపీలు తీసి సభ్యులకు సమావేశం ముందే ఇచ్చాం. సమావేశంలో కవితలను శ్రోతలు చర్చించారు. అజ్ఞాతంగావుండి తన కవితను ఎలా స్వీకరించారో అహం దాచుకొని చెవులప్పగించి విన్నారు. ఇదొక ప్రత్యేకానుభవంగా ఈ కార్యక్రమం ప్రశంశించబడ్డది.

వర్తమాన కవితారీతులు, ఆధునిక, అత్యాధునికత, స్త్రీ వాదం, దళితవాదం, అభ్యుదయ, విప్లవ కవితా వాదాలు, దార్శనికత (Debates on Indian Philosophy by A. Raghurama Raju) - ఒకటేమిటి, కావ్య సృష్టికి సంబందించిన -ప్రతి విషయం అధ్యయనం చేశాము.

లబ్ధప్రతిష్టులైన సాహితీవేత్తల నుంచి వారి దృక్పధాలు విన్నాం. అందులో కొందరు - జ్ఞానపీత అవార్డు గ్రహీత సి. నారాయణ రెడ్డి, బాలాంత్రపు రజనీకాంతరావు, ప్రఖ్యాత ఒరియా రచయిత జయంత్ మహాపాత్ర, హైదరాబాదు విశ్వవిద్యాలయ ఆచార్యులు సచ్చిదానంద మహంతి, స్వర్గీయ కోవెల సంపత్కుమారాచార్య, ఆచార్య శివరామకృష్ణ, జితేంద్రబాబు, డా॥ వి.వి. రామనాథం (న్యూ జెర్సీ), డా॥ వి.వి.బి. రామారావు, వసంత కన్నాభిరావ్, అఫ్సర్, స్వర్గీయ రాంబొట్ల కృష్ణమూర్తి, స్వర్గీయ మంచిరాజు వెంకటరావు, నందివాడ భీమారావు, స్వర్గీయ గోపాల చక్రవర్తి, వేగుంట మోహనప్రసాద్, జి. ఫణికుమార్, డా॥ అద్దేపల్లి రామమోహన రావు, స్వర్గీయ కురాల రామారెడ్డి, ఉండేల మాలకొండారెడ్డి, స్వర్గీయ జ్వాలాముఖి, నీలంరాజు, లక్ష్మీ ప్రసాద్, మునిపల్లె రాజు, వాడ్రేవు చినవీరభద్రుడు, స్వర్గీయ కాళోజీ నారాయణరావు, స్వర్గీయ పోలూరి ఆంజనేయ ప్రసాద్, ఏల్చూరి సుబ్రహ్మణ్యం, పొత్తూరి వెంకటేశ్వర రావు, కల్లూరి భాస్కరం, గుడిపాటి, కేశవరెడ్డి, వాడ్రేవు వీరలక్ష్మి దేవి, కె.కె. రంగనాధాచార్యులు, దాశరధి రంగాచార్య, డా॥ కొడాలి రామ్మోహనరాయ్, ద్వానా శాస్త్రి, స్వర్గీయ భండారు పర్వతాలరావు, వడలి మందేశ్వర రావు, రవీంద్ర కుమార వర్మ(గురూజీ-అదిలాబాదు) నెలనెలా వెన్నెల వేదికనలంకరించారు.

కొందరి రచనలు నెలనెలా వెన్నెల వేదికమీద ఆవిష్కరించారు లేదా వాటి మీద చర్చ సరిగింది.(అనుబంధంలో కొన్ని). రమణ-సుమన శ్రీ అవార్డు పేరుమీద సుమన శ్రీ కొందరిని సత్కరించారు. శ్రీయుతులు సిద్దార్థ, వై. ముకుంద రామారావు, మెహజబీన్, పసునూరి శ్రీధరబాబు, వాడ్రేవు చినవీరభద్రుడు ఈ అవార్డులందుకున్నారు.

1982వ సంవత్సరం ఆగష్టు రెండో బుధవారం నాడు స్వర్గీయ పి.యన్. స్వామి, హరి చంద్రశేఖర్, కలగా వెంకట సుబ్బారావు, నగ్నముని, సి. వి. కృష్ణారావు రచించిన నెలనెలా వెన్నెల పథకం అవిచ్ఛిన్నంగా సాగుతున్నది.

కవితా సంపుటాలు (1985, 1990, 1993, 2001 నంవత్సరాలలో) ప్రచురింపబడి చదువరుల మెప్పుపొందినయి. ఇది అయిదవ గెంతు!.. **పార్వతీ మోహన్**

17 అక్టోబరు, 2010 **సి.వి. కృష్ణారావు**

# మనిషి

డా॥ అందెశ్రీ
9848560986

మాయమైపోతున్నాడమ్మా
మనిషన్నవాడు ఓ.. ఓ... ఓ...
మచ్చుకైనా లేడు చూడూ
మానవత్వం వున్నవాడూ
నూటికో కోటికో ఒక్కడే ఒక్కడు
యాడవున్నాడో కాని కంటికి కనరాడు ॥మాయమై॥

నిలువెత్తు స్వార్థము నీడలాగొస్తుంటే
చెడిపోక ఏమైతాడమ్మా
ఆత్మీయ బంధాల ప్రేమ సంబంధాల
దిగజారుతున్నడోయమ్మా
అవినీతి పెను ఆశ అంధకారములోన
చిక్కిపోయి రోజు శిథిలమౌతున్నాడు ॥మాయమై॥

కుక్క నక్కల దైవరూపాలుగా కొలిసి
పంది నందిని జూస్తే పడిమొక్కుతుంటాడు
చీమలకు చక్కెర పాములకు పాలోసి
జీవకారుణ్యమే జీవితము అంటాడు
తోడబుట్టిన వాళ్ల ఊరవతలికి నెట్టి
కులమంటు ఇల మీద కలహాల గిరిగీసి ॥మాయమై॥

ఆధ్యాత్మికత కున్న అర్థమె తెలియక
అంధుడై పోతున్నడమ్మా
హిందు ముస్లిం క్రీస్తు సిక్కు పార్శీనంటూ
తనను తా మరిచెనోయమ్మా
మతము లోకాహితము అన్నమాట మరచి
మత ఘర్షణల మధ్య మనిషి కనుమరుగౌతు ॥మాయమై॥

ఇరువై ఐదుపైసల అగరువత్తులు గాల్చీ
అరవై ఐదుకోట్ల వరములడుగూతాడు
దైవాలపేరుతో చెందాలకై దంద
భక్తిముసుగూ తొడిగి భలే ఫోజు బెడతాడు
యుక్తిపేరా నరుడు రక్తిలో రాజయ్యి
రాకాసి రూపాన రంజిల్లుతున్నాడు ॥మాయమై॥

అవసరాలకు మనిషి సృష్టించిన రూపాయి
చుట్టూ తిరుగుతున్నడమ్మా
రూపాయికొరకు ఏ పాపానికైతేమి
ఒడిగట్టె నదిగోచూడమ్మా
కోటివిద్యలు కూటికోసమన్నది బోయి
కోట్లకూ పడుగెత్తా కోరికలు చెలరేగి ॥మాయమై॥

కండ్ల పొరలగమ్మి కామముతో ఊరేగి
వెకిలి చేష్టలతోటి వేధిస్తువున్నాడు
కన్నవాళ్లకు రోజు కన్నీళ్లె మిగిలించి
కౌగిలి స్వర్గమని కలలుగంటున్నాడు
చీకటైతేచాలు చిత్తుగాతాగేసి
వావి వరుసలు మరిచిపోతూ నరుడు ॥మాయమై॥

పార్టీ సిద్ధాంతాల పరగణాలా
గొడవలోన పడి చస్తున్నాడమ్మా
ఆధిపత్యపు పోరు అలజడె చిరునామ
అంటు జై కొడుతున్నడమ్మా
రాజకీయాలల్లో రాటుదేలి తుదకు
మానవతా విలువల్ని మంటగలుపుకుంట ॥మాయమై॥

ఇనుపరెక్కల డేగ విసిరినా పంజాకు
కోడిపిల్లై చిక్కి కొట్టుకుంటున్నాడు
ఉట్టికి స్వర్గానికందకుండగ తుదకు
అస్తిపంజరమయ్యి అగుపించనున్నాడు
కదిలె విశ్వం తనా కనుసన్నలో నడువా
కనెబొమ్మలెగరేసి కాలగమనంలోనా ॥మాయమై॥

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=141**